

మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం | 10 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 6

# భక్తజన సంద్రం యాదగిరి క్షేత్రం

- క్రిక్కిరిసిన దర్శన క్యూలైన్లు
- సందడిగా ఆలయ తిరువీధులు
- ధర్మదర్శనానికి మూడు నుండి నాలుగు గంటలు ప్రత్యేక దర్శనానికి రెండు గంటలు
- డ్రోన్ కెమెరాల కలకలం



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధి గత మూడు రోజులు శుక్ర శని ఆది వారాలు సెలవు కావడంతో యాదగిరి క్షేత్రం భక్తజన సంద్రముగా మారింది. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణకట్ట తలనీరాల వద్ద మొక్కులను చెల్లించుకున్నారు. తదనంతరం యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ దర్శనానొ ధర్మ దర్శనం ప్రత్యేక దర్శనం క్యూలైన్లలో దేవదేవుని దర్శనం కోసం ఉభయ క్యూ లైన్ లో దారులు తీరారు. ధర్మదర్శనానికి మూడు నుండి నాలుగు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి గంట నుండి రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాలు కొనుగోలు చేసే ప్రసాద క్యూలైన్ల వద్ద భక్తులు బారులు తీరారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ తిరువీధులు సందడిగా మారాయి. వృద్ధులు వికలాంగులు చంటి పిల్ల తల్లులు దర్శనం కోసంచాలా ఇబ్బందులు పడ్డారు.. వేసవిని దృష్టిలో పెట్టుకున్న అధికారులు చలవ పందిర్లు వేయకపోవడంతో ఎండలో భక్తుల కాళ్లు కాలుతూ తీవ్ర అవస్థలు 6లో...

## .యాదగిరి క్షేత్రంలో డ్రోన్ కెమెరాల కలకలం....

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైన డ్రోన్ కెమెరాల చిత్రీకరణ కలకలం సృష్టించింది. శనివారం సాయంత్రం యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన ఇద్దరు యువకులు ఎలాంటి అనుమతులు లేకుండా డ్రోన్ కెమెరాలతో యాదాద్రి క్షేత్రాన్ని చిత్రీకరిస్తున్న కెమెరాలను ఎస్పీఎఫ్ సిబ్బంది పసిగట్టి ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాదుకు చెందిన మనీష్, సాయి గణేష్ గా గుర్తించారు. పది రోజుల క్రితం యాదాద్రి దేవస్థానం పై డ్రోన్ కెమెరాలతో ఇద్దరు యువకులు చిత్రీకరిస్తుండగా గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది ఆ యువకుల వద్ద నుండి డ్రోన్ కెమెరాలను స్వాధీనం చేసుకుని విడిచి పెట్టడం జరిగింది. ఆదివారం ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా యాదాద్రి దేవాలయాన్ని డ్రోన్ కెమెరా లో చిత్రీకరిస్తూౌడగా దేవాలయ సిబ్బంది పట్టుకొని యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దేవస్థాన ృఉ్ఖ భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కెమెరాను స్వాధీన పరచుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నా బలగం మీరే నా బలం మీరే

--ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

--- కెసిఆర్ కృషి వల్లే ఫ్లోరోసిస్ అంతం గోరేటి

**మర్రిగూడ ఏప్రిల్ 09 (మనం న్యూస్):** ప్రపంచంలో నాకు ఉన్న నా బలగం మీరే నా బలం మీరే అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తారక రామారావు ఆదేశానుసారం మండలంలోని అయిదు ఎంపీటీసి పరిదిలో అత్మీయ సమ్మేళన సభను మర్రిగూడ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి శంకర్ అధ్యక్షతన ఎర్పాటు చేసిన. అత్మీయ సమ్మేళన సభకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే 6లో...

# కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

## నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ, ఏప్రిల్ 9(మనంప్రతినిధి) :** నల్లగొండలో వన్ టౌన్... పరిధిలోని ఇరవై ఒక్క వార్డులకు సంబంధించి బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం.. దేవరకొండ రోడ్ లోని రెడ్డి హాస్టల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో ఏర్పడ్డాక... తెలంగాణ రాకముందు లో వోల్టేజి సమస్యతో ట్రాన్స్ఫార్మర్లో మోటర్లు కాలిపోయి వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా ఉండేదన్నారు సీమాంధ్రలో చేతిలో బందీ అయిన తెలంగాణను విడిపించేందుకు నీళ్ళు నిధులు నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ ఒక్కడే బయలుదేరి లక్షల మందిని ఏకం చేసి తెలంగాణ సాధించిన మహానీయుడని అన్నారు, అధికారం లోకి వచ్చిన సంవత్సరమే 9 గంటల పాటు నికరంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు అందించి మరుసటి సంవత్సరం నుండి 24 గంటల పాటు ఉచిత విద్యుత్తును రైతాంగానికి అందించిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు మిషన్ కాకతీయతో నీరు అందించి ఉచిత విద్యుత్ ఇచ్చి వ్యవసాయానికి సాయం చేసేందుకు రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించారని తెలిపారు దీంతో రైతులు వ్యవసాయాన్ని పండుగ చేసి తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ నియోజకవర్గా అగ్రస్థానంలో



పంటలు దిగుబడి చేసిందని... ఆడబిడ్డలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో ముందుకు వచ్చి లక్ష 116 రూపాయలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ అన్నారు అంతేగాకుండాతెలంగాణ రాకముందు సమస్యతో ట్రాన్స్ఫార్మర్లో మోటర్లు కాలిపోయి వ్యవసాయ రంగ ం అస్తవ్యస్తంగా భారీ అన్నారు సీమాంధ్రలో చేతిలో బందీ అయిన తెలంగాణను విడిపించేందుకు వీళ్ళు నిధులు నియామకాల పేరుతో సీఎం కేసీఆర్ ఒక్కడే బయలుదేరి లక్షల మందిని ఏకం చేసి తెలంగాణ సాధించిన మహానీయుడని అన్నారు వచ్చిన సంవత్సరమే 9 గంటల పాటు నికరంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు అందించి మరుసటి సంవత్సరం నుండి 24 గంటల పాటు ఉచిత విద్యుత్తును రైతాంగానికి అందించిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు మిషన్ కాకతీయతో మీరు అందించి ఉచిత విద్యుత్ ఇచ్చి వ్యవసాయానికి సాయం చేసేందుకు రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించారని తెలిపారు దీంతో రైతులు వ్యవసాయాన్ని పండుగలు చేసి తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ అడ్రస్ స్థానంలో నల్గొండ జిల్లాలో నల్గొండ నియోజకవర్గ అగ్రస్థానంలో పంటలు దిగుబడి చేసిందని ఆడబిడ్డలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో ముందుకు వచ్చి లక్ష 16 వేల రూపాయలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ అన్నారు అంతేగాకుండా పెళ్లి అయిన తర్వాత గర్భం దాలిస్తే మూడవ నెల నుండి కాన్పు అయ్యేంతవరకు ప్రభుత్వం అన్ని రంగాలుగా చూసుకుంటూ డెలివరీ అయిన తర్వాత ఆడబిడ్డకు 13000 మగ బిడ్డకు 12000 ఇవ్వడంతో పాటు 16 రకాల వస్తువులతో కేసీఆర్ కిట్టు అమ్మఒడి పథకాలను ఇచ్చి ఇంటిదగ్గర ప్రభుత్వ వాహనాలను దింపి తెలిపారు అదేవిధంగా ఒంటరి మహిళలను బోధకాల వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పెన్షన్ ఇవ్వడంతో పాటు సీమాంధ్ర పాలనలో 200 ఉన్న పెన్షన్ 2016 పెంచి ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్దేనని 6లో...

# రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

## – బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు.

**బీబీనగర్, ఏప్రిల్ 9 (మనం న్యూస్)** : రానున్న ఎన్నికల్లో కేసీఆర్ అరాచక పాలన అంతమై బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శ్యాంసుందర్ రావు అన్నారు. మండలంలోని బోడ్క తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు దాదాపు 100 మంది శ్యాంసుందర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు రావాల్సిన అనేక రుణ సదుపాయాలు సౌకర్యాలు కల్పించకుండా కేసీఆర్ గిరిజనులను వాచించారని విమర్శించారు. గిరిజన బంధు, 12% గిరిజన రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చి లబ్ధి పొందిన తర్వాత వారిని విమర్శించిన గిరిజన ద్రోహి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్ కుమార్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసమోని వెంకటేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ చేవగోని గణేష్, బూత్ అధ్యక్షులు బర్మావత్ శీను నాయక్, బాలు నాయక్, బిచ్చ నాయక్, శ్రీను నాయక్ పార్టీలో చేరిన వారు బానోత్ సుమన్, ఈశ్వర్, సాయి కుమార్, చిన్న, శ్రీను ,సాగర్, పాండు, బిచ్చా నాయక్, హేమ్లు, నాగేంద్ర, చంద్రబా ను తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**భువనగిరి, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** ఎన్ ఎస్ యు ఐ భారత జాతీయ విద్యార్థి సంఘం 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడు విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ కేసులకు భయపడకుండా విద్యార్థుల హక్కులకై కొట్లాడే ఏకైక విద్యార్థి సంఘం అని అన్నారు. దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శులు రేగు రమేష్, భువనగిరి ఉపేందర్, పాండాల శరత్, ఎండి. మసూద్, సాయి నిఖిల్, శ్యామల సాయి, ఎండి. అసాద్, హర్షిత్, మల్లేష్, విగ్నేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ వార్షికోత్సవం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** పురపాలక కేంద్రంలోని బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం స్థానిక టై అండ్ డై ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అధ్యక్షుడు సీత భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సందర్భంగా శిక్షకురాలు కొయ్యడ సంధ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ యోగ ద్వారా నె సంపూర్ణ ఆరోగ్యం ఆయన అన్నారు. అది కేవలం యోగా ద్వారానే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలికి ఎంతో అవసరమని వారు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగ చేయాలని ఆయన కోరారు. బోధిధర్మ యోగ అసోసియేషన్ స్థాపించి ప్రథమ సంవత్సరం పూర్తవుతున్న ఇప్పటికి సుమారు వందమంది సభ్యులు ప్రతినిత్యం యోగా సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పొందుతున్నారని అంతేకాకుండా మహిళా ఆరోగ్య కోసం ఉచిత మహిళా యోగ శిబిరాలను ఇప్పటికే నిర్వహిస్తూ వారి ఆరోగ్యం కోసం సంస్థ పడుతుందని ఆయన తెలియజేశారు.ఆయన ఈ సంస్థ ద్వారా కేవలం యోగా కాకుండా సేవా కార్యక్రమాలు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రానున్న రోజుల్లో సంస్థలు మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఆయన తెలిపారు. అనంతరం నిర్వహించిన సంస్క ృతిక ఉత్సవాలు అలరించాయి.సంస్థ సభ్యుడు దిరావత్ బాలాజీ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో సంస్థ నుండి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బోధిధర్మ యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్ల నాగేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయ కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, కోశాధికారి కొండమడుగు మల్లేష్, కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, గౌరవ సలహాదారులు ఈ పూరి ముత్యాలు, వనం వెంకటేష్, కార్యవర్గ సభ్యులు కోయడ లింగస్వామి, కొయ్యడ లింగస్వామి, శాపాక స్కైలాబ్, విడం రామనాథం, సిరిమల్లె పరమేష్, చిలువేరు బాల నరసింహ, కందగట్లచక్రపాణి, దేనమొని రాజు, సభ్యులు,మహిళా యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు కుంభం ఆర్థిక సహాయం

**భువనగిరి, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** హత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా స్థానిక శివానగర్ కి చెందిన ఆడెపు ఈశ్వర్ మరణించగా వారి కుటుంబానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటాం అని తెలిపారు. 19 వ వార్డ్ లో దాదాపు 5 కుటుంబ లకు కూడా ఆర్థిక సహాయం అందజేసినట్లు కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరపల్లి శ్రీలత, రాము తదితరులు పాల్గున్నారు.



# క్రీడలు ఐకమత్యం పెంపొందించేందుకు కృషి..

## – బీఆర్ఎస్ రాష్ట నాయకుడు గోలి పింగల్ రెడ్డి..

## – బీపీఎల్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం..

**బీబీనగర్, ఏప్రిల్ 9 (మనం న్యూస్)** : యువతలో ఐకమత్యం పెంపొందించేందుకు క్రీడలు దోహద పడుతాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీపీఎల్ లీగల్ గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పంజాల రామంజనేయులు గౌడ్, ఆర్యవైశ్య మహసభ జిల్లా అద్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, వార్డు సభ్యులు సామల వేణు ,పొట్ట అంజి ,టంటం రాఘవేందర్ ,నెల్లుట్ల శ్రీశైలం ,మంగ లింగేశ్ , పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ , పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ , తుమ్మల నర్సింహరెడ్డి , ఎలుగల నరేందర్ , నిర్వాహకులు , యువకులు తదితరులు పాల్గొన్నారు .



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

## – కాంగ్రెస్ నాయకులు పార సీతయ్య

**కోదాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్)** : నిరుద్యోగులకు తోడ్పాటు ను అందిస్తూ అండగా నిలుస్తున్న బిఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అభినంద నీయులని కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. ఆదివారం కోదాడ గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతీ యువకులకు మూడవ రోజు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.టిపిపిఎస్సి పేపర్ లీకేజీ తో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు .ఇటువంటి సమయంలో యువత కు ఓదార్పు గా పిల్లుట్ల నిలవడం ఆదర్శ నీయం అన్నారు. నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా అందరు సహకారం అందించాలన్నారు. నిరుద్యోగులకు సౌకర్యం కోసం ఫ్యాన్,లైట్లు,స్టడీ చైర్స్ ఏర్పాటు చేసి భోజన ప్రారంభానికి తనను అహ్వానించడం ఆనందంగా ఉన్నదన్నారు.పిల్లుట్ల నిరుద్యోగులకు అందిస్తున్న తోడ్పాటు కుతన సహకారం ఉంటుందన్నారు.అనంతరం నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ నిరుద్యోగులకు అండగా ఉంటా రన్నారు.ప్రవీణ్ కుమార్ దీక్ష కు దిగి వచ్చి ప్రభుత్వం గ్రూప్ వన్ పరీక్ష రద్దు చేసిందన్నారు.నిరుద్యోగులు ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు.



# బిఎస్‌పి కోదాడ నియోజకవర్గం ఇన్చార్జిగా పిల్లుట్ల శ్రీనివాస్ నియామకం

**కోదాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్)** : కోదాడ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ పూర్తి స్థాయి ఇంచార్జి గా నియామకం చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తూ రాబోవు ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలని పేర్కొన్నారు.కాగా ఇప్పటివరకు కోదాడ నియోజకవర్గ తాత్కాలిక ఇంచార్జ్ గా ఉన్న కొండా భీమయ్య గౌడ్ ను రాష్ట్ర ఈసీ మెంబర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కోదాడ నియోజక వర్గంలో బహుజనులను ఏకం చేసి కోదాడ గడ్డ పై నీలి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. తనకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కి ,రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాగా పిల్లుట్ల శ్రీనివాస్ ఈ పదవి లో నియామకం కావడం పట్ల పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

**చండూరు, ఏప్రిల్ 9 (మనం న్యూస్)** : చండూరు మండల్ మరియు మున్సిపల్ టౌన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని చండూర్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎన్ ఎస్ యు ఐ మాజీ మండల అధ్యక్షుడిగా మాట్లాడారు నిజమైన నాయకుడు విద్యార్థి దశలోనే పుడతాడు అని గట్టిగా నమ్మిన ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఏప్రిల్ 9 – 1971 లో ఎన్ఎస్‌యూఐ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లేట్ల మారయ్య సాగర్, మల్తూరుకర్ దేవా, బొమ్మకంటి శేఖర్, శ్రీను, గండూరి నర్సింహా, చొప్పరి లింగయ్య, మహమ్మద్ జన్ను, వేంపాటి సంతోష్, సోము లింగస్వామి, భూషిపాక శంకర్, ఆవుల అశోక్, చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు లీకు వీరులయ్యారు

## – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** నకిరేకల్ క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడతూ....కేసిఆర్ కుటుంబాన్ని తిట్టడం కోసమే మోడీ హైదరాబాద్ లో సభ పెట్టుకున్నారు..అధికారిక కార్యక్రమాల్లో రాజకీయాలు మాట్లాడడం మోడీకే చెల్లుతుంది.తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పని మోడీ కేసీఅర్ కుటుంబం మీద విమర్శలు చెయ్యడానికే తెలంగాణకు వస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయన్న సత్యాన్ని దేశ ప్రజలు ఎప్పుడో గ్రహించారు.దేశంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తెలంగాణ పల్లెలకు అత్యధిక అవార్డులు వచ్చాయి.కేసిఆర్ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలతోనే రాష్ట్రంలో బిజెపి నాయకులు అలజడులు సృష్టిస్తున్నారు.అధికార అహంతోనే బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.బిజెపి నాయకులు సిగ్గుమాలిన చేష్టలతో దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు లీకువీరులయ్యారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న దొంగను పట్టుకొని దేశ ప్రధాని శబాష్ అనడం సిగ్గుమాలిన చర్య.దొంగలను, రౌడీలను ప్రోత్సాహించడం బిజెపికి మొదటి నుండీ అలవాటే.అబద్దాలతో, అసత్యపు ప్రచారాలతో దేశంలో బిజెపి నాయకులు పబ్బం గడుపుతున్నారు.అప్పుల కుంపటిలో దేశాన్ని మోడీ ప్రభుత్వా సర్వ నాశనం చేస్తుంది.మోడీ హయాంలో అదానీ, అంబానీలకు మాత్రమే మేలు జరుగుతుంది.నిత్యావసర వస్తువుల ధరలను ఆమాంతం పెంచిన ఘనత మోడీకే దక్కుతుంది.అధికారం కోసం బిజెపి నాయకులు ఎంతటి దారుణానికైనా వెనుకాడరు.ఈడి, ఐటి సంస్థలు బిజెపికి తొత్తుల్లా వ్యవహరిస్తున్నాయి.దేశ ప్రజలంతా గమనిస్తున్నారు, ఎన్నికల సమయంలో బిజెపికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని,చేసిన తప్పులన్నింటికీ బిజెపి నాయకులు మూల్యం చెల్లించక తప్పదు.వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బండి సంజయ్, అరవింద్, కిషన్ రెడ్డిలకు డిపాజిట్ కూడా రాదు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్స్,బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, మోడీలు ప్రశ్నించే గొంతుకులను నొక్కేస్తున్నారు



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** కెసిఆర్, మోడీ లు ప్రశ్నించే గొంతుకలను లేకుండా చేస్తున్నారని టి పి సి సి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సర్వే గ్రామంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక లేకుండా చేసేందుకే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎవరు ప్రశ్నించిన కేసీఆర్, మోడీలు ఇలాగే చేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇంద్రమ్మ హయాంలో ఇల్లు కట్టించి, రోడ్లు వేయించి, భూములు పంచారన్నారు, మోడీ ప్రభుత్వం నిరుపేదలకు ఇబ్బందులు పెట్టేందుకే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నిరుపేదల నడ్డి విరుస్తున్నారు. శివపేటికకు వాడే వస్తువులపై కూడా ధరలు పెంచారన్నారు. పేదల పొట్ట కొట్టి అదాని అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు. గ్రూప్ వన్ పేపర్లు లీక్ కెసిఆర్ కుటుంబ మెడకు చుట్టుకోకుండా ఎస్ఎస్సి పేపర్ లీక్ ను తెరపైకి తెచ్చారన్నారు. నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ రావాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యుద్ధం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని పార్టీ బలోపేతం కోసం ఇకనుండి మునుగోడు నియోజకవర్గం లో నే ఉంటూ నిరంతరం పనిచేస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలు తన వెంట సైన్యంగా కలిసి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వెళ్లిన వారిని తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకువచ్చేందుకు గర్ వాపస్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టికెట్ ఆశించి రాకున్నా పార్టీ గెలుపు కోసం తాను పడిన కష్టాన్ని అధిష్టానం గుర్తించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ పై అధిష్టానం తనకు స్పష్టమైన హామీ ఇచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, షబ్బీర్ అలీ, సురిగి నరసింహ, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, బాలగోని బక్కులు, జక్కడి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద గట్టుసమ్మర్ ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

## బహుమతులను ప్రదానం చేసిన టీపీసిసి మెంబర్ కెతావత్ బీల్యా నాయక్



**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** దేవరకొండ నియోజకవర్గం పిఎ పల్లి మండల పరిధిలో గల పెద్దగట్టు గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గేలుపొందిన జట్టుకు టిపిసిసి మెంబర్ కేతావత్ భీల్యా నాయక్ స్థానిక నాయకులతో కలిసి మెదటి బహుమతి గా 30116/రూ అందించారు. ₹బీల్యా నాయక్₹ వస్తున్నారని తెలియడంతొ చుట్టుపక్కల గ్రామాల వారు యువకులు, క్రీడాకారులు బీల్యా నాయక్ గారికి పూల వర్షం కురిపించి డప్పు వాయిద్యాలతో,డీజే సౌండ్స్ తో, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, కలిగిస్తాయి అని గేలుపు ఓటములు విద్యార్థి జీవితం లో సహజమే నని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మీరందరు ఉన్నత స్థాయి కి ఎదగాలని అందుకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని మీరందరు నాకుటుంబ సభ్యులే అని ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా వుంటానని తెలిపారు.అనంతరం వారి అబిమానులు ఏర్పాటు చేసిన బోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేపావత్ నరెందర్ నాయక్, ఎంపీటీసీ రమావత్ నారాయణ,ఆర్. హరిలాల్ నాయక్ (ద్వితీయ బహుమతి దాత),అశొక్ నాయక్, మోతిలాల్ నాయక్,ముడావత్ నేహ్రు, నిమ్మల మురళి,రవి, ఆంజనేయులు,కె. నరేష్,హరి నాయక్,మోతిరాం,రాజు నాయక్, జైపాల్ నాయక్, పాండు, చిన్నా నాయక్, శంకర్,స్థానిక మహీళ మనులు, పాల్గొన్నారు

# దైవ ప్రార్ధనలతో ఈస్టర్‌ను జరుపుకోవాలి

## – ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** ఏసుక్రీస్తు మహోన్నత క్షమా గుణ సంపన్నుడని కోదాడ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కొనియాడారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాప్టిస్ట్ చర్చి నందు ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిలో పాల్గొని మాట్లాడుతూ.... తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కుడా క్షమించండి అంటూ వేడుకున్న దయార్ద్ర హృదయుడని ఆయన అన్నారు.సమస్త మానవాళి పట్ల ప్రేమ,నిస్సాహాయిల పట్ల జాలి,అవధులు లేని త్యాగం,సడలని ఓర్పు,శత్రువు పట్ల కుడా క్షమాగుణం కలిగి ఉన్న కరుణామయుడు ఏసుక్రీస్తు అన్నారు.ఆయన బోధనలు శాంతి సామరస్యాలను ఇనుమడింప చేస్తామన్నారు. సర్వమతలా సమ్మేళనానికి తెలంగాణా ఐకాన్ గా నిలిచిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనమే అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అబ్రహం,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నయనగర్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఈస్టర్ సెలబ్రేషన్స్

## – రెవ డాక్టర్ యేసయ్య



**కోదాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** నయనగర్ బాప్తిస్ట్ చర్చి లో రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగించారు ఏసుప్రభువారు మరణం నుండి లేచిన రోజుని క్రైస్తవులు ఈస్టర్ ఆరాధనగా ఘనంగా నిర్వహిస్తాం మందిరములను ఎంతో అందంగా అలంకరించి మల్లెపూలుతో మాలలు సుగంధ ద్రవ్యాలను అర్పిస్తారు క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో 40 రోజులు ఉపవాసం ఉండి ఈస్టర్ రోజున దీక్ష విరమించి ఉత్సవంతో ఈస్టర్ పండుగను ఆచరిస్తారు. ఏసుప్రభు మరణ పునరుత్థానములు సర్వలోకానికి పాప విముక్తి కలిగించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యులు వంటెపాక జానకి ఏసయ్య,నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,39 వ వార్డు కౌన్సిలర్ మేదర లలిత,పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి కొండ కోటయ్య,జిల్లా గిరిజన నాయకులు జగ్గు నాయక్,ఎల్ఐసి ఆఫీసర్ కె.వి ప్రసాద్ బాబు,విజయ్,ఆనంద్,కళ్యాణ్ బాబు, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, మౌనిక, శార, పోయిల సైదులు,జోయల్,వెంకీ,రాంబాబు తదితరులు హాజరైనారు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

## – నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం కీ'శే' వేమారపు వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం గా ఏర్పాటు చేసిన 'చలివేంద్రం' సెంటర్ ను ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో కలిసి,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా వేమారపు నర్సింహులు చలివేంద్రాని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. వేసవి కాలంలో రోడ్ల పై వెళ్లే పాదచారులు, వాహనదారులు పాటు వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే పరిస్థితి ఉన్న నేపథ్యంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ, ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## పూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా విజయ్

### – నియామకం చేసిన మంత్రి గంగుల



**మునుగోడు, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా మునుగోడు చెందిన బీసీ ఉద్యమకారుడు, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ ని నియమిస్తూ బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన పానుగంటి విజయ్ మాట్లాడుతు గత 15 సంవత్సరలుగా బీసీ ఉద్యమంతో మమేకమై విద్యార్థి ,యువజన సంఘం నేతగా బీసీ ల హక్కుల కోసం రాజీ లేకుండా ఉద్యమిస్తున్న అని అన్నారు.తన సేవలను గుర్తించి నన్ను రాష్ట్ర కన్వీనర్ గా ప్రభుత్వం అవకాశం కల్పించింది అని అన్నారు.పూలేఆలోచన విధానాలు ,భావజాల వ్యాప్తి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ నెల 11 వ తేదీన రవీంద్రభారతిలో జరిగే పూలే జయంతి ని విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో జయంతి కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరియు నా నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు



**హాలియా, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** హాలియాలోని క్యాంప్ కార్యాలయంలో అనుముల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశం ,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలను మండే ఎండలను సైతం లెక్క చేయకుండా విజయవంతం చేసిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు నేతలు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, పిడిగం నాగయ్య ,తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, పగిళ్ల సైదులు ,నిడమనూరు మండల ఎంపీపీ గౌరవ సలహాదారు బొల్లం రవి యాదవ్ ,మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురభి రాంబాబు, దోరేపల్లి వెంకన్న మరియు తిరుమల్ , బొమ్మిశెట్టి ఆంజనేయులు, బుర్రి మొగులయ్య ,లింగయ్య కొంగరి రమణయ్య ,తుడుం రాకేష్, జానకి రాములు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న మొదటి, రెండవ విడత గొర్రెల యూనిట్లు మంజూరు చేయాలి



**హాలియా, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** నాగార్జున సాగర్ నియోజకవర్గం లో పెండింగ్ లో వున్న మొదటి, రెండవ విడుత గొర్రెలు యూనిట్లు మంజూరు చేయాలని టీఎస్ఎస్‌జీడీసీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ గారికి వినతి పత్రం సమర్పించిన నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు హైదరాబాద్ లోని చైర్మన్ నివాసంలో షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ గారికి నాగార్జున సాగర్ నియోజకవర్గం లో పెండింగ్ లో వున్న మొదటి, రెండవ విడుత గొర్రెలు యూనిట్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించి మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో మరియు జిల్లా మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారితో మాట్లాడి త్వరలోనే మంజూరు చేయిస్తానని మొదటగా మీ నియోజకవర్గానికి పంపిణీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో నాగార్జున సాగర్ నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు మర్రి భిక్షపతి యాదవ్ మరియు డీబీఆర్ యువసేన నాగార్జున సాగర్ నియోజకవర్గం అధ్యక్షులు కుంటిగొర్ల లింగయ్య యాదవ్, కంచనపల్లి గ్రామ యాదవ సంఘం నాయకులు మొదాల వెంకన్న యాదవ్ వున్నారు.

## గిరిజన బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి



**పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** పీఏ పల్లి మండల కేంద్రంలో గిరిజన మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన నిందితుని కఠినంగా శిక్షించుట గురించి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ మాట్లాడుతూ 5 వ తేదీన దరఖాస్తు ఇచ్చినప్పటికీ గుడిపల్లి ఎస్ఐ నిర్లక్ష్యంగా వ్యవహరించి కేసు నమోదు చేయకపోవడం బాధితులకు న్యాయం చేయకపోవడం ఎస్సై పైన చర్యలు తీసుకుంటూ గురించి పై విషయాలు సారం తమరికి తెలియజేయునది ఏమనగా పీఏ పల్లి మండల కేంద్రానికి చెందిన 16 సంవత్సరాల విద్యార్థిని స్కూలుకు వెళుతుండగా నారాయణదాసు రవితేజ బిసి చాకలి బలవంతంగా బైకుపై ఎక్కించుకొని అత్యాచారం జరిపి బాధితులను బెదిరించి నాడు ఇట్టి విషయమై బాధితులు గుడిపల్లి ఎస్ఐ గారికి తేదీ 5.4.2023 నా బాధితులు ఫిర్యాదు చేయడం జరిగింది కనీసం ప్రాథమిక విచారణ జరిపి ఎలాంటి చర్యలు తీసుకోక పోగా నిందితుల పక్షాన మాట్లాడి జప్యం చేశారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఫోక్స్ చట్టం డి.ఎస్.పి అట్రాసిటీ చట్టం ఫోక్స్ చట్టం డి.ఎస్.పి సిటీ చట్టం చట్టం డీఎస్పీ పరిధిలో ఉన్నప్పటికీ కనీసం డిఎస్పి కి కూడా గుడిపల్లి ఎస్సై తెలియజేయకపోవడం డి.ఎస్.పి గారు నా దృష్టికి రాలేదు అనడం పోలీసుల నిర్లక్ష్యం వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. ఈరోజు 8.4.23. నల్గొండ జిల్లా కేంద్రానికి బాధితులు వెళ్లిఎస్పీ తమరి వద్దకు వచ్చి ఫిర్యాదు చేశారు తమరు సక్రమంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని మైనర్ బాలిక విషయంలో నిర్లక్ష్యం వ్యవహరించిన ఎస్సై పై చర్య తీసుకోవాలని కోరుతున్నాను

## ప్రజా ఉద్యమ నేత నర్రాకు ఘన నివాళి



**చిట్యాల, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** ప్రియతమ నేత ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి నిస్వార్థ రాజకీయాలు నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. నర్రా రాఘవ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ₹సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వట్టిమర్తి గ్రామంలోని వారి విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నర్రా రాఘవ రెడ్డి పోరాటాలను స్మరించుకుంటూ వారి బాటలో సాగుతామని అన్నారు.నకిరేకల్ నియోజకవర్గానికి 30 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రో లీడర్ గా అసెంబ్లీ లో ప్రజా సమస్యల పైన పనిచేసి కమ్యూనిస్టు కార్యకర్తలకు ప్రజలకు అండదండగా చేదోడువాదోడుగా ఉన్నారని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి నగరికల్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన నేత రాఘవ రెడ్డి అని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం మేమంతా కంకణ బద్దులమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి మాజీ సర్పంచ్ బూరుగు కృష్ణవేణి విజయ్ కుమార్, నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, గంజి నాగరాజు, బోడ,యిస్తారి రుద్రాక్ష శేఖర్ ,సలివొజు సైదాచారి,కనగల్లు మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఉత్సవమూర్తులకు వసంతోత్సవ పూజలు



**హుజూర్‌నగర్,ఏప్రిల్౯,మనంన్యూస్ః** మండల పరిధిలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో జరుగుతున్న కల్యాణోత్సవాలలో భాగంగా ఆదివారం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అలంకరణలు, పల్లకిసేవ, నిత్యహోమం, మహపూర్ణాహుతి, శ్రీ శాల్మలీకంద గోదాదేవి సన్నిధిలో నవకలశ స్నపనము, అభిషేకం, అర్చన, చక్రస్నానం, హనుమంతసేవ, వసంతోత్సవము, ఆరగింపు, మంగళశాసనము, పుష్పయాగం, దేవత ద్వాసన, ద్వాదశ ఆథాధనలు, సప్తవరణం, దూపోత్సవం, తిరుమంగయాల్వార్ వైభవం, అవరోహణం, ఉద్వాసన, తీర్థప్రసాద గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గండు సైదులు, ధర్మకర్తలు బండ్ల పవన్‌కుమార్, ఆకుల గుర్వయ్య, గువ్వల రామకృష్ణ, పార్థనబోయిన మట్టపల్లి, సురభి కుషేలు, నందిగామ అంజమ్మ,అర్చకులు ముడుంబై శ్రీనివాసచార్యులు, సింగరచార్యులు, అనంతచార్యులు, మనోహర చార్యులు, హరిష్‌కుమారచార్యులు, ఆలయసిబ్బంది గోవిందరెడ్డి, యరగాని రమేష్, కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధనాపురంలో నేడు రథోత్సవ వేడుకలు



**చింతపల్లి ఏప్రియల్ 9(మనం న్యూస్):** చింతపల్లి మండలం మధనాపురం గ్రామశివారుల్లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రథాంగ హోమం, కుంభబలి, మహాపూర్ణాహుతి, త్సవ మూర్తులకు అభిషేకం చేసి రథోత్సవంపై ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఆలయ భూముల్లో జైశ్రీలక్ష్మీనరసింహా స్వామి జై అంటూ భక్తులు రథోత్సవంలో పాల్గొంటారు.



## భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**నడిగుడెం ఏప్రిల్ 09 మనం న్యూస్ః** మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటిసి మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా పల్లపు శ్రీనివాస్, కార్యదర్శి నాగవరపు రాము, ఉపాధ్యక్షుడు మేర ధానయ్య, వీరన్న, మల్లికార్జున్, రమేష్, వీరయ్య, శ్రీను, సోమయ్య, వెంకన్న, రమేష్, చిట్టిబాబు, శ్రీను, వీరభద్రం, గోపాల్, రామకృష్ణ, శ్రీనివాస్, వీరబాబు, అంజీ, కృష్ణ, వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీను, రవిలాల్, రసూల్, తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నికైయ్యారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డీఎస్పీ

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 09 మనం న్యూస్:** పట్టణంలోని కోర్టు చౌరస్తా నందు సినీ నటుడు సుమన్ పేరుతో సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎస్పీ నాగభూషణం ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు వంటివి ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సినీ నటుడు సుమన్ అంటే ఎంతో అభిమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ గోండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి నర్సయ్య, పట్టణ సిఐ రాజశేఖర్, ఎస్ఐ క్రాంతి, సురేష్, రాజు, విజయ్‌కుమార్, రాజా, శ్రవణ్‌కుమార్, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకునికి నివాళి

**పెన్‌పహాడ్ ఏప్రిల్ 09 మనం న్యూస్:** మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దల వెంకన్న తండ్రి ఇద్దయ్య ఇటీవల అనారోగ్యంతో బా ధ ప డ ు తూ మృతిచెందగా ఆదివారం మృతుని చిత్ర పటానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు మామిడి అంజయ్య, నాగ ర్జున, రాంబాబు, శ్రీను, జగన్, ప్రభాకర్‌రెడ్డి, నగేష్, ప్రణయ్, జానయ్య, షఫీ, రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## హైదారాబాద్‌కు తరలి వెళ్లిన సిపిఎం నాయకులు

**తిరుమలగిరి ఏప్రిల్ 09 మనం న్యూస్:** హైదారాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సిపిఐ, సిపిఎం రాష్ట్ర స్థాయి సదస్సుకు మండల కేంద్రంనుండి ఆ పార్టీల నాయకులు ఆదివారం రాజధానికి తరలివెళ్లారు. సిపిఎం మండల కన్వీనర్ గుమ్మడెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నరేందర్‌మోడీ గద్దె దించడం కొరకు ఉభయ కమ్యూనిస్టులు ఏకమై సదస్సును నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సదస్సుకు తరలివెళ్లిన వారిలో నాయకులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, వనం సోమయ్య, యాకయ్య, తదితరులు వున్నారు.



## సర్వ మతాల అభివృద్ధికి ప్రభుత్వ దోహదం

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 09 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల సారథ్యంలో అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో అన్ని మతాలను గుర్తిస్తు అభివృద్ధికి కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా పట్టణంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతి ప్రేమ కరుణామయుడు యేసు క్రీస్తు పునరుద్ధణ పండుగే ఈస్టర్ అని పేర్కొన్నారు. క్రిస్టియన్ మందిరాలకు మౌళిక వసతులకై నిధులను కేటాయించి, భక్తి శ్రద్ధలతో ప్రార్థనలను జరుపుకునే విధంగా మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పాస్టర్ ప్రభుదాస్, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఐకేపి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 09 మనం న్యూస్:** యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జీ ధర్మార్జున్ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వరి పోలాలను రైతులు కోతలు కోసి కల్లాల్లో కుప్పలు పోసి ఐకేపి సెంటర్ల కొరకు ఎదురుచుస్తున్నారని, ఉరుములు మెరుపులతో రోజు రోజుకు వాతవరణంలో మార్పులు వస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అన్ని సౌకార్యలను కల్పించి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంగోతు సూర్యనారాయణ, బచ్చలకూరి గోపి, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్లు ఐక్యమత్యంతో ఉండాలి

**తిరుమలగిరి ఏప్రిల్ 09 మనం న్యూస్:** ఫోటో గ్రాఫర్లు అంతా ఐక్యమత్యంగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందుకోవాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి హుస్సేన్, రాపర్తి శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతున్న టెక్నాలజీతో ఫోటో గ్రాఫర్లు ముందుకువెళుతున్నారని, కానీ వారి జీవితాలు మాత్రం మారడంలేదని, తెలిపారు. సర్కార్ అన్ని వర్గాలకు అందించే సంక్షేమ పథకాలు వడ్డీ లేని రుణాలని అందించాలని కోరారు. కుటుంబ బరోసా కింద మర ణించిన ప్రతి ఫోటో గ్రఫర్ కుటుంబానికి సహయ పడుతుందని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 మంది కి బరోసా కింద ఒక్కో కుటుంబానికి రూ. 140000 అందించామని తెలిపారు. ఫోటో గ్రాఫర్‌ల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళాతమన్నారు. అనంతరం మృతి చెందిన మండల ఫోటో గ్రాఫర్ షారాజ్ కుటుంబానికి బరోసా కింద రూ. 140000 చెక్కు అందజేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ రఘునందన్‌రెడ్డి, వంగూరి యాదగిరి, రాము, మాధవరెడ్డి, నర్సోత్తమ్‌రెడ్డి, సందీప్‌నేత తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం



**తిరుమలగిరి, ఏప్రిల్09(మనం న్యూస్):** భారతదేశ మొట్టమొదటి సామాజిక ఉద్యమకారుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దామని జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్ తన్నీరు రాంప్రభు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని ఈనెల 11న ప్రతిష్ఠాత్మకంగా హైదారాబాద్‌లోని రవీంద్రభారతీలో జరుగుతుందని చెప్పారు. గ్రామ గ్రామాన, రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించాలని కోరారు. కోఆర్డినేటర్ అవకాశం కల్పించినటువంటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ బీసీ సంక్షేమ సంఘం జాయతీ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెక్ పోస్ట్ వద్ద ధాన్యం అడ్డుకున్న అధికారులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ (మనం న్యూస్) :** లారీ డ్రైవర్లు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంతానికి ఇతర ప్రాంతాల రైతులు .దా న్ య ం తీసుకురావడం వల్ల తక్కువ ధరలు చేస్తున్నారు అంటూ స్థానిక రైతులు ఆందోళన మేరకు అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు ఆంధ్ర ప్రాంతం నుండి లారీలలో ధాన్యం రాకుండా చెక్ పోస్టులు ఏర్పాట్లు చేశారు దాంతో లారీ డ్రైవర్లు రైతులు ఆందోళనకు దిగారు తమకు ముందస్తు సమాచారం లేకుండా లారీలలో ధాన్యం తీసుకొచ్చామని ధాన్యం విక్రయించుకోడానికి వెళ్లకుండా అడ్డుకుంటే ధాన్యం మొత్తం పాడైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు 150 లారీలు పైగా నిలిచిపోయాయి



## మాజీ ఎమ్మెల్యే నర్రాకు ఘన నివాళి

**చిట్యాల, ఏప్రిల్ 9(మనం న్యూస్):** చిట్యాల మండలం వట్టిమార్తి గ్రామం సిపియం పార్టీ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, సెక్టార్ నాయకులు మేడి కృష్ణ బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవిశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయానికి రూ. 25000/- అందజేత

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్09(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీ విశాలక్ష్మి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు రూ. 25000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బొల్లంపల్లి సర్పంచ్ దానం సుజాతయాదగిరి, ఆకుల రాజేందర్, బొడ్డు అయ్యేద్య, శాగంటి నాగరాజు, కేసాని రాహుల్, పంది సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా శ్రీకాంత్‌గౌడ్

**నాగారం, ఏప్రిల్09(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్‌ను కన్వీనర్‌గా నియమిస్తూ శనివారం ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహత్మ జ్యోతిరావుపూలే మహనీయుని జయంతి ఉత్సవ కమిటీలో చోటు దక్కడం అదృష్టంగా బావిస్తున్నాని అన్నారు. 17 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకు గాను తనను గుర్తించి కన్వీనర్‌గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి అదేవిధంగా వెనుకబడిన తరగతుల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఏఏఎస్ బుర్రా వెంకటేశం, మంత్రి గంగుల కమలాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం బూర వెంకటేశంగౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందించాలని లక్ష్యంతో గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి 1,25,000 ఖర్చు చేసి ఆరు లక్షల మంది విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తున్నారని తెలిపారు సీఎం కేసీఆర్ సర్కారు కడుపులు నింపుకుంటూ పోతుంటే మోడీ ప్రభుత్వం కడుపున కొట్టుకుంటూ పోతుందని తెలిపారు నల్లగొండ పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కేవలం 25 శాతం మాత్రమేనని ఇంకా 70 శాతం పనులు చేయాల్సి ఉందని తెలిపారు జరుగుతున్న అభివృద్ధి ఇదే రకంగా కొనసాగాలన్న మరిన్ని నిధులు నల్గొండ కి రావాలన్న సీఎం కేసీఆర్ ను మరోసారి గెలిపించాలని తెలిపారు నల్గొండ పట్టణం మరియు నియోజకవర్గ సంపూర్ణ ప్రగతి సాధించాలంటే ఇంకో రెండున్నర సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు 20 సంవత్సరాలుగా పంది గుసతీసిన నల్లగొండలో నాలుగేళ్లలోపే కానీ ఏంటో చూపించి అభివృద్ధి చేస్తున్నానని అన్నారు పేద ప్రజలందరికీ అండగా ఉంటానని ఎప్పటికీ నల్గొండ ప్రజల రుణపడి ఉంటారని తెలిపారు మే 1వ తేదీ నుండి మీ ఇంటికి గడపగడపకి భూపాల్ అన్న పేరుతో వస్తున్నానని మరోసారి దీవించి నల్గొండ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆడబిడ్డ మూడవ నెల నుండి కాన్పు అయ్యేంతవరకు ప్రభుత్వం అన్ని రకాలుగా చూసుకుంటూ డెలివరీ అయిన తర్వాత ఆడబిడ్డకు 13000 మగ బిడ్డకు 12000 ఇవ్వడంతో పాటు 16 రకాల వస్తువులతో కేసీఆర్ కిట్టు అమ్మఒడి పథకాలను ఇచ్చి ఇంటిదగ్గర ప్రభుత్వ వాహనంలో సగౌరవంగాఇంటికి చేర్చుతున్నారని తెలిపారు అదేవిధంగా ఒంటరి మహిళలను బోధకాల వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పెన్షన్ ఇవ్వడంతో పాటు సీమాంధ్ర పాలనలో 200 ఉన్న పెన్షన్ 2016 పెంచి ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందించాలని లక్ష్యంతో గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి 1,25,000 ఖర్చు చేసి ఆరు లక్షల మంది విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తున్నారని తెలిపారు సీఎం కేసీఆర్ సర్కారు కడుపులు నింపుకుంటూ పోతుంటే మోడీ ప్రభుత్వం, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, పేదవారి కడుపులు కొడుతుందని తెలిపారు. నల్లగొండ పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కేవలం 25 శాతం మాత్రమేనని ఇంకా 75 శాతం పనులు చేయాల్సి ఉందని తెలిపారు జరుగుతున్న అభివృద్ధి ఇదే రకంగా కొనసాగాలన్న మరిన్ని నిధులు నల్గొండ కి రావాలన్న సీఎం కేసీఆర్ ను మరోసారి గెలిపించాలని తెలిపారు. నల్గొండ పట్టణం మరియు నియోజకవర్గ సంపూర్ణ ప్రగతి సాధించాలంటే ఇంకో రెండున్నర సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు 20 సంవత్సరాలుగా గోసతీసిన నల్లగొండలో నాలుగేళ్లలోపే 1200కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని ప్రజలు ఆశించిన మార్పు చూపించి అభివృద్ధి చేస్తున్నానని అన్నారు పేద ప్రజలందరికీ అండగా ఉంటానని ఎప్పటికీ నల్గొండ ప్రజల రుణపడి ఉంటారని తెలిపారు మే 1వ తేదీ నుండి మీ ఇంటికి గడపగడపకి భూపాల్ అన్న పేరుతో వస్తున్నానని మరోసారి దీవించి నల్గొండ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి.. నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,సీనియర్ నాయకులు.. సుంకరి మల్లేష్ గౌడ్, చీర పంకజ్ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, ఫరీదోద్దీన్,కనగల్ ఎంపీపీ టిజు కరీం పాషా , మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,జమాల్ ఖాద్రి,సింగిల్ విండో చైర్మన్ లు అలకుంట్ల నాగారత్నం రాజు,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శులు, సందినేని జనార్దన్ రావు,కాసం శేఖర్,అన్వర్ షబ్బీర్,జాఫర్,పట్టణ యూత్ కమిటీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ దుబ్బరూప,మామిడి పద్మ,సరోజ,కత్తుల సంధ్య,గాలి రాధిక, పలువురు కౌన్సిలర్ లు, ముఖ్యనాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.. అంత మునుపు గడియారం సెంటర్ నుండి రెడ్డి హాస్టల్ వరకు మోటర్ బైక్ ర్యాలీ లో కంచర్ల పాల్గొన్నారు.

# పశుగ్రాసానికి కొరత

## ...ఇబ్బందులు పడుతున్న రైతులు



**చింతపల్లి ఏప్రియల్ 9(మనం న్యూస్):** చింతపల్లి మండలంలో రైతులు పశుగ్రాసం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో రైతులు అధిక శాతం వ్యవసాయంపై జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఈ సారి వరిపై కాకుండా పత్తి పంటను సాగు చేశారు.దీంతో పశువులకు వరిగడ్డి దొరకడం లేదు. రైతులు రంగారెడ్డి జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి పశుగ్రాసంను కొనుగోలు చేస్తున్నారు. చింతపల్లి, తీదేడుకుర్మపల్లి, మోద్గులమల్లేపల్లి, పి.కే.మల్లేపల్లి, గొడుకొండ్ల, పోలేపల్లిరాంనగర్, ఉమ్మాపురం, తక్కళ్లపల్లి, వింజమూర్, నెల్వలపల్లి, మర్రిగూడం, శివన్నగూడెం, మధనాపురం, చాకిలిశేరుపల్లి తదితర గ్రామల్లో రైతులు రూ. ట్రాక్టర్‌కు రూ.5000, లారీకి రూ. 12000 వరకు ధరలు పెడుతూ కొనుగోలు చేసుకుంటున్నారు. అధికారులు పశుగ్రాసం అందుబాటులో ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**......నిత్యం ఇబ్బందులే: కడారి సత్తయ్య, రైతు గొడుకొండ్ల**



...పశుగ్రాసం కోసం ఇబ్రహింపట్నం నుంచి కొనుగోలు చేసుకుంటున్నాను. రూ. 5000 వరకు ట్రాక్టర్ గడ్డికీ ధర పెడుతూ తీసుకోవడం జరిగింది. ఇదే అదునుగా భావించి ధరలు పెంచుతున్నారు.

**...దాళరుల పాత్ర వల్ల ఇబ్బందులు: బాదేపల్లి కృష్ణయ్య, రైతు గొడుకొండ్ల**



పశుగ్రాసం క్రయవిక్రయాల్లో దళారుల పాత్ర ఉంది. దీంతో వారు ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తూ రైతులతో చెలగాటుమాడుతున్నారు. ప్రభుత్వంపై పశుగ్రాసం అందుబాటులో ఉండటానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి.

# చిన్నారి వైద్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర

## – వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 7 లక్షలు మంజూరు

**తల్లాడ, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** తల్లాడ మండలం, నారాయణపురం గ్రామంలో నాయిబ్రాహ్మణ నిరుపేద కుటుంబానికి చెందిన బేబీ అద్య 5 సంవత్సరాల నుండి చెవుల వినికిడి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని సంప్రదించగా తక్షణమే స్పందించి హాస్పటల్ వైద్యులతో మాట్లాడి వైద్య ఖర్చుల ఎస్టిమేషన్ ను తీసుకొని స్వయంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హైదరాబాద్ నందు ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంకు తీసుకువెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసీ స్కీమ్ లో వైద్యానికి పూర్తి మొత్తంగా 7 లక్షల మంజూరు చేయించి స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిన్నారికి మంజూరు పత్రాన్ని అందజేసి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాటిందని అన్నారు. ప్రత్యేక చొరవతో 7 లక్షల రూపాయలు ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి చిన్నారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నా బలగం మీరే

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ ప్రభుత్వ ద్యేయమని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాకే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైంది అది కూడా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతోనే సాధ్యపడిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు దేశానికి ఆదర్శమయ్యాయని రాష్ట్రంలో ప్రతి సంక్షేమాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని కెసిఆర్ కంకణ బద్దుడై ఉన్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వం వైపు పనిచేయాలని ప్రతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గోరేటి వెంకన్న మాట్లడుతూ మునుగోడులో ఫ్లోరోసీస్ ను అంతం చేసింది అంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ కె సాధ్యపడిందని అన్నారు. కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, పిఎసిఎస్ చైర్మన్లు పందుల యాదయ్య గౌడ్, బాలా నరసింహ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, వేనెపల్లి వెంకటేశ్వరరావు, అనంతరాజు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, క్రియాశీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పడ్డారు. భక్తుల కోసం ఆలయ అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో సుదూరం నుంచి వచ్చిన భక్తులకు ఇబ్బందులు పడుతున్నామని భక్తులు తెలిపారు . ఇప్పటికైనా అధికారులు కొండపైన, కొండ కింద భక్తుల కోసం సరైన ఏర్పాట్లు చేయాలని భక్తులు భావిస్తున్నారు. స్వామివారికి కోట్ల ఆదాయం ఉందని మంత్రులు, అధికారులు,చెబుతున్న భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలం అయినట్లు భక్తులు చెబుతున్నారు.,........

**స్వామివారికి శాస్త్రోక్తంగా సాంప్రదాయ పూజలు........**

ఏకశిఖర వాసుడికి నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతంతో స్వామిని మేల్కొల్పిన ఆచార్యులు గర్భాలయంలోని స్వయంభులకు ప్రతిష్టా అలంకారమూర్తులకు వేదమంత్రాలతో అభిషేకించి తులసీదళాలతో అర్పించారు. ఆలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చన లు అస్తభుజి ప్రాకారమంటపంలో వేద ఆశీర్వచనాలు కొనసాగాయి. స్వామివారి సుదర్శన నారసింహ హోమం నిత్య కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండ కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయం అయిన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకము స్పటిక లింగానికి పూజలను ఆచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.. కొండ కింద స్వామివారి అనుబంధ ఆలయం ఆయన శ్రీ పాత గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో పూజా కైంకర్యాలు ఆగమ శాస్త్ర పద్ధతిలో కొనసాగాయి.

# ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రికల పంపిణీ

**సత్తుపల్లి, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** ఎన్టీఆర్ నగర్ 8 వార్డులో ఆదివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు సమావేశంకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆదివారం నాడు ఇంటింటి ఆహ్వాన పత్రికలో అందజేయడం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కర్రపత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్. చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ జాన్ బీ. కోఆప్షన్ సభ్యులు తడిక మళ్ల ప్రకాశరావు. వల్లభనేని పవన్. జిన్ని సత్యవతి .నాగమణి .శాంతి ప్రియ. కృష్ణవేణి .కవిత. లాల్ బి. రాజి. అన్వరి . హాఫీజ. వహీదా. భాష .సుభాని. ఖలీల్. వీరస్వామి. సత్తార్ పాషా. వీరభద్రం మీర్జావలి. నాజిం. ఉమర్ అలీ. మస్తాన్ అన్వర్ మోసీన్. సాబీర్. తదితరులు పాల్గొన్నారు....

# క్రీస్తు పునరుత్థానం సమస్త మానవాళికి మహోదయం : ఫాదర్ అంతోని

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శనివారం రాత్రి క్రీస్తు పునరుత్థాన మహోత్సవాన్ని వ్యాకుల మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ అంతోని సందేశమిస్తూ క్రిస్మస్ తర్వాత క్రైస్తవులకు అతి ముఖ్యమైన మరో పండుగ ఈస్టర్. క్రైస్తవ మత గ్రంథాల ప్రకారం ఏసుక్రీస్తు శుక్రవారం నాడు శిలువ శిక్షలో ప్రాణాలు వదిలి.. సమాధి చేయబడి.. తిరిగి మూడో రోజైన ఆదివారం నాడు పునరుత్థానం చెందుతాడు. పునర్ అనగా తిరిగి అని, ఉత్థానం అనగా లేపబడడం అని అర్థం. అంటే సమాధి నుంచి ప్రభువైన ఏసుక్రీస్తు సజీవుడై లేచిన దినం అన్నమాట. అందుకే గుడ్ ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం రోజు క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన దినం. శనివారం రాత్రి మేల్కొనడం (జాగరణ)తో ఈస్టర్ మొదలవుతుంది. తెల్లవారుజామున ప్రార్థన చేస్తారు. ఈ ప్రార్థనలో పూర్తి చీకటిలో ఈస్టర్ అగ్ని దీవెనల నడుమ ప్రభువైన ఏసుక్రీస్తు ఉత్థానానికి సంబంధించి పాత నిబంధన గ్రంథంలోని వ్యాక్యాలను చదువుకుంటారు. ప్రార్థన సేవకు హాజరవడం, ఆదివారం మధ్యాహ్నం విందు జరుపుకోవడం చేస్తారని ఆయన తెలిపారు.

# డాక్టర్ వాసిరెడ్డి రామనాథంకు సన్మానం

**మధిర, ఏప్రిల్ 9 (మనం న్యూస్) :** 1982సం ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించిన నాటినుండి నేటివరకు, సుదీర్ఘ కాలంగా తెలుగు దేశం పార్టీకి సేవచేసి , మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా, జిల్లా పార్టీ అధ్యక్షులుగా, రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షులుగా నిబద్ధత కలిగిన నాయకుడుగా గుర్తింపు తెచ్చుకొని, మొన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సన్మానించబడిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథంని, ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి సురేష్ , మధిరలోని ప్రజా వైద్యశాల నందు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, మైనేడి జగన్ మోహన్ రావు, రావట్ల సత్యనారాయణ, మైనీది రవి, వట్టికొండ మోహనరావు, పాల్గొన్నారు.